**ఇతరుల అవకాశాల్ని యింత ప్రపంచంలో యెక్కడా లేకుండా చెయ్యడం పై అధికారికి అయితే మాత్రం సాధ్యమా?**

సత్యమూర్తి గొప్ప వ్యవహార జ్ఞానమున్నవాడు. బహు మేధావి. లాభం లేనిది ఏ పనీ తలపెట్టడు. అది ఆర్థికంగానూ కావొచ్చు, మానసికపరమైనదీ కావొచ్చు. ఈ విషయంలో ఇతరుల బాధలు, కష్టాలు, నష్టాలు అతనికి వంటబట్టవు. అతని తృప్తే తృప్తి.

అందుకు ఏ కించిత్తు కష్టం సంభవించినా అణచుకోలేని బాధ అతని లోంచి పెల్లుబుకుతుంది. దాన్ని అతను సహించలేడు. ఆ బాధ తీరేవరకూ నిద్రపోడు. నిద్రపోతే, సత్యమూర్తి పూర్తి నిద్రలోకి తరలిపోవలిసిందే! ఇంతటి పట్టుదల మనిషికి వుండకూడదు. కాని అదే అతని జీవితమయింది.

వాళ్ళ బాటిలింగ్ కంపెనీలోని డ్రైవర్ కమ్ సేల్స్‌మన్ రాజు, మంచివాడే; కాని చేసిన చిన్న పొరపాటు మేనేజింగ్ డైరెక్టరు సత్యమూర్తిని దహించివేసింది. కళ్ళు ఎర్రబడిపోయాయి. పళ్ళు బిగిసిపోయాయి. పెదవి చలించింది. అయినా ఆ చేష్ట-డ్రైవరు రాజు చేసిన ఆ అసందర్భపు ప్రేలాపన — అందులో తనను ఎంతగానో గౌరవించే డీలరు ముందు— శరీరం వూగిపోయింది. వీడి పని పట్టాలి. మనసు కెవ్వున అరిచింది. వీడిని సర్వనాశనం చేసిగాని వదలకూడదు

ఆ ఊహ ప్రళయంగా విచ్ఛిన్నమై, శిరోవేదనై విజృంభించింది


మనసు ఏ పనిమీదికీ పోవడం లేదు. ఇంతటి అవిధేయతను తన శరీరం తట్టుకోలేదు. తొందరగానే శిక్షించాలి. 'వాడికి శిక్ష— తన మనసుకు శాంతి' ఇదే తన కోరిక!

వాడికి తెలియకుండా వాణ్ని శిక్షించాలి. క్రమంగా కొన్నాళ్ళకుగాని వాడికా శిక్ష ఫలానా అందుకు పడిందని తెలియకూడదు. అప్పుడు వాడు తన గుండెల్లో కుమిలి కుమిలి దహించుకుని పోవాలి. నిలువునా ఆ మంటల్లో వాడు బూడిద కావాలి. ఒకటి ఉద్యోగం ఊడిపోవడం. రెండు గుండెల్నిండా పొగలు చిమ్మేబాధ. అంతే జరగాలి. లేకపోతే మేనేజింగ్ డైరెక్టర్ సత్యమూర్తిగారు చెప్పినా నీకు సరుకు దింపేది లేదు అంటాడా! ఎన్ని గుండెలు! ఆ డీలరు సాయిబు బిగత అంతగా బతిమాలినా "మీ ఎమ్.డి.కి నేను చెప్తాను. నీకేం భయంలేదు" అని అంటున్నా ఎన్ని అనవసరమైన మాటలన్నాడు! వాడిలో తనమీద అక్కసువుంది. అట్టడుగువానికి తన యజమాని మీద, అందులో నిజాయితీపరుడైన యజమాని మీద ఎందుకు ఆ అక్కసు? వాడి మొహం వాడికి పెద్ద మొనగాడై పోయినట్టు! వాడికి కొన్ని ప్రిన్సిపల్స్.... ? "ఇవాళ చాలా అర్జంటు. సరుకు నాకు దింపెయ్.... సత్యమూర్తిగారికి నేను ఫోను చేసి చెప్తాను. నీకే యిబ్బందీ వుండదు" అంటున్నా "ఆ సరుకు ఫలానా వారికి ఇవ్వడానికి బయలుదేరాను కాదు నేను బయలుదేరలేదు. వాళ్ళే బయలుదేర తీశారు. మధ్యలో ఈ అర్థగోళ్ళ వ్యవహారమేమిటి? ఎవరికి ఇమ్మన్నారో వాళ్ళకే ఇస్తాను. మధ్యలో నువ్వెవరివయ్యా తంటసంలా .... ఆ డీలరు మాత్రం నీలాటివాడు కాదేమిటి? డబ్బంతా కట్టి అతను కొనుక్కుంటే మధ్య నువ్వేమిటి అడ్డు తగుల్తావు? నీకు మా సత్యమూర్తిగారు చెప్పినా యివ్వను." అంటూ విసురుగా సవాలు చేస్తున్నట్టే అన్నాడు

"ఒరేయ్....మాకు డబ్బు గురించిన బాధలేదు. నువ్వే మాట్లాడు ఫోను. మీ సత్యమూర్తిగారు ఇమ్మంటునే ఇయ్యి. ఒక్క క్షణం నిమిషాలమీద ఫోను వచ్చేస్తుంది. వైజాగే కదా....ఆపరేటర్లందరూ తెలిసినవాళ్ళు. క్షణాలమీద కాల్ వచ్చేస్తుంది. సరుకు వాళ్ళకు రేపు ఇవ్వొచ్చు. ఆగు" అంటూనే ఉన్నాడు. కాని విసురుగా లారీ ఆపకుండా దూసుకుపోయాడు.

"ఈ!యవ్వారంలో సత్యమూర్తిగారెవరయ్యా మధ్య. ఇలాంటి పని ఆయన చెయ్యమన్నా చెయ్యను. చెప్పుకో నీ తాతతో" అంటూ వెళ్ళిపోయాడు.

"చెప్పుకో నీ తాతతో" ఈ పనికి మాలిన మాట సత్యమూర్తి గుండెల్ని దహించి వేస్తోంది. చిన్న చీమలాంటివాడు నోరెత్తడానికి వీలులేనివాడు అంతమాట అనడమా.... నో....నో.... ముందు ఈ అవిధేయతకు శిక్ష పడాలి. అప్పుడు కాని తన మనసు శాంతించదు. ముందు వాడు చేసిన పని సమంజసమైనదా, కాదా .... అని కాదు. ఆ మాట, దాని తీరు చూస్తూవుంటే ఏమాత్రం సహించడానికి వీలులేనట్లుగానే వుంది. మరీ ఘోరం ఆ సాయిబు బిగత రాజును తనముందు నిలబెట్టి నిలదీసినప్పుడు. "తప్పుచని మా సత్యమూర్తిగారు చెయ్యమనరు. ఒకవేళ ఆయన అన్నా నే చేయను.... చెప్పుకో నీ తాతతో....!"



# ఆకాసం ఇంతవిశాలంగా ఎందుకుంది?

రంధి సోమరాజు



అన్నట్టు తన మొగంమీదే అన్నాడు. ఇది మరీ అన్యాయం ఏదో పొరపాటై పోయింది. అంతే సరిపోయేది!

నాలూరు బుగతకూ. తనకూ ఎంతో స్నేహమున్నట్టు రాజుకు తెలుసు. తెలిసి కూడా ఇలా చేయడం. రాజు అంతరాంతరాల్లో తనను లోకువ చేయాలనే.... అందులో పెద్దలముందు తనను అవహేళన చేయాలనే లక్షణమే కనిపిస్తోంది. ఇలాంటివాడు ఉండతగడు. ఇలాంటి బుద్ధి హర్షించ తగ్గది కాదు. ముందు ఇలాంటి వాణ్ని ఏరిపారెయ్యకపోతే, మిగిలిన పనివాళ్ళూ బరితెగిస్తారు. ఎడ్మినిస్ట్రేషన్ పూర్తిగా దెబ్బతింటుంది. అంచేత వీడిపని పట్టాలి. ఇందుకు శిక్షిస్తున్నట్టు తెలియకుండా శిక్షించాలి. అప్పుడు మిగిలినవాళ్ళు ఒళ్ళు దగ్గరుంచుకుంటారు, అనుకున్నాడు.

కాని ఏమిచేస్తే ఇంతపని కరెక్ట్‌గా జరుగుతుందో.... అన్నది ఊహాపథంలో తేలిచావడంలేదు. ఎలా శిక్షించాలి? అద్భుతమైన శిక్షవశాలి. కళ్ళు పేలిపోవాలి. ఒక్కసారి ఒళ్ళు జలదరించాలి. అబ్బా ఇంత లోతైన ఆలోచనా అనుకోవాలి. అప్పుడుకాని తనమనసు కుదుటపడదు.

సత్యమూర్తికి నిద్ర రావడం లేదు, ఆలోచన తెమలడంలేదు. తను ఎన్నెన్నో గొప్ప పనులు చేశాడు. చిన్నప్పటినుంచీ తను హీరో. తన పెళ్ళి విషయంలోనే తను మహాద్భుతమైన తెలివిని ప్రదర్శించాడు, ఆవిడ యిప్పటికీ ఆ సంఘటన మరిచిపోదు. అసలు ఆ సంఘటన ప్రపంచంలోనే ఎవ్వరూ మరచిపోలేరు.

'సరోజ' తన మేనమామతో సినిమాకు స్కూటరుమీద బయలుదేరి, టిక్కెట్లు దొరక్క ఇంటికి చిరాగ్గా తిరిగి వెళ్ళిపోతూ వుంది. మేనమామను చిన్నచిన్న చివాట్లు వేస్తూనే వుంది. 'నీ మొహం నీకేమీ చాతకాదు' అనడం తనకు వినిపించింది. క్షణంలో ఎదురుగా వస్తూన్న తన బుల్లెట్ వాళ్ళ స్కూటరుపక్క ఆగడం 'ఏం వెళ్ళిపోతున్నారు' అని తను అనడం జరిగిపోయింది. సరోజ మొగం మీద నరాలు విరిగిపోతున్నట్టున్నాయి. "ఈయనగారు టిక్కెట్లుకూడా సంపాదించలేని మొనగాడు ఆఫ్ట్రాల్ సినిమా టిక్కెట్లు" అంది. ఆ మాటలోని యెన్నెన్నో అర్థాలు సులువుగానే వూహించగలిగిన సత్యమూర్తి "అదేమిటి నే తెస్తాను రండి...." అన్నాడు. వెంటనే సరోజ మేనమామ. అతనూ పాతికేళ్ళవాడే "బుకింగ్ క్లోజండీ...." అన్నాడు "ఆఫీసర్ల టిక్కెట్లుంటాయి. లేకపోతే ఎక్స్‌ట్రా చైర్స్ వేయిస్తాను.

సరోజ మొదటిరోజునే చూడాలి' అన్నాడు. "వద్దులెండి. ఎక్స్‌ట్రా చైర్స్ నాకిష్టముండదు." అంది.

"కామ, ఇవ్వాళ మీరీ ఆట తప్పక చూస్తారు అందులో ఏ తేడా వుండేదు" అన్నాడు "అయితే. మీరు వెళ్ళండి." అంటూ మేనమామ సరోజవైపు చూశాడు. సరోజ సత్యమూర్తితో సినిమా చూసేందుకు సిద్ధమైనట్లుంది. ఉండద మేమిటిసత్య

మూర్తి బుల్లెట్ మీద కూర్చోడానికి వచ్చేపింది.

మెనమూసు దిగాలుగా యింటికి దారి తీశాడు

తను తిన్నగా థియేటరు యజమానిని కలుసుకున్నాడు ఆఫీసర్లు రాకపోవడం వల్ల ఆ టిక్కెట్లూ అమ్మకం అయిపోయినట్లు తెలిసింది.

'సరోజ'ను తను ఒకసారి కళ్ళారా చూశాడు. సరోజ ఎంత గొప్ప వారింటి బిడ్డో క్షణాంమీద అంచనా వేసేసుకున్నాడు. థియేటరు యజమానిని పక్కకు పిలిచాడు. ఏమి మాట్లాడాడో ఏమో.... పది నిమిషాలలో వీధిలో ఓ బోర్డు వేలాడింది. "ఈ రోజున మొదటిఆట అనివార్య కారణాల వల్ల ప్రదర్శించలేకపోతున్నాం. మీరు కొన్న టిక్కెట్లు రెండవ ఆటకు చెల్లుతాయి. అకారణంగా వచ్చిన కష్టాల వల్ల ఈ ఇబ్బంది. క్షమించండి." చేసేది లేక ప్రజలు కొంచెం కొంచెం తిట్టుకుంటూ రెండవ ఆటకు రాలేనివారు టిక్కెట్లు అమ్మేసుకుంటూ ఇళ్ళకు వెళ్ళిపోయారు.

మొత్తం సరోజ. సత్యమూర్తి ఇద్దరే ఆ ఆటను ఆవేళ కనులారా చూశారు. రెండు ఆటల డబ్బు అప్పటికప్పుడు థియేటరు యజమానికిచ్చివేసి ప్రదర్శన జయప్రదం చేశాడు. ఆ థ్రిల్ సరోజ గుండెల్లో అపార ప్రేమానురాగాలను మొలకెత్తించింది. తరువాత సరోజతో పెళ్ళి. గొప్ప ఆస్తి. ఎంతో సుఖం షేవ వేసుకొని తన వాకిట నిలిచాయి. ఆపైన ఈ విషయం తెలిసిన మామ కోటయ్య నాయుడుగారు తనను బహు మేధావిగా నిర్ణయించుకున్నారు. కొత్త కంపెనీ మెషిన్ టూల్స్ వ్యవహారాలు చూడమని తనను నియమించారు.

ఇందులోనూ ఓ అద్భుతాన్ని సాధించాడు తను. భారత దేశమంతటా ఈ కొత్త కంపెనీ ఎడ్వర్ టైజ్ కావాలి. అప్పుడు కాని సేల్స్ అందుకోవు. ఒక వారం రోజుల్లో మొత్తం దేశమంతా అన్ని దిన పత్రికల్లోనూ, బహుళ ప్రచారమున్న వార పత్రికల్లోనూ అడ్వర్ టైజ్ కావాలని మామగారు నిర్ణయించారు. ఈ పనికి లక్షల మీద డబ్బు ఖర్చు చేయవలసి వుంది. వెంటనే తను. ఎందుకండీ అంత ఖర్చు. పైసా ఖర్చు కాకుండా అంత విలువా సాధిస్తాను. చూస్తూ వుండండి అన్నాడు.

మామగారు ఏమి చేస్తావయ్యాఅన్నారు. కాని. తనను శంకించలేకపోయారు. తన శక్తి సామర్థ్యాల మీద వారికి గొప్ప నమ్మకం.

ఆఫీసులో మూడో రోజున దొంగలు పడ్డారు. కాని, ఏమీ పోలేదు. ఇనప్పెట్టెలోని లక్షా యాభై వేలు చెక్కు చెదరకుండా అలానే ఉన్నాయి. ఇనప్పెట్టెను తెరవడానికి దొంగలు ఆక్సి ఎసటలీన్ ఫ్లేమ్ కూడా ఉపయోగించారు. వాచ్ మన్ ను ఓ స్తంభానికి కట్టివేసి మారు తాళాలతో తెరవడానికి ప్రయత్నించారు. కాని ఆ ఫైర్ ప్రూఫ్ సేఫ్ వాళ్ళకు లొంగలేదు. నిజంగా పెట్టె తయారుచేసిన కంపెనీవారిది కదా ఆ క్రెడిట్. అదే భావాన్ని వ్యక్తం చేస్తూ తను. తమ ఆఫీసు లెటర్ హెడ్ మీద నైస్ గా టైపు చేయించి. ఆ కంపెనీ వారిని అభినందిస్తూ. తమ డబ్బును అన్యాక్రాంతం కానివ్వని ఆ సేఫ్ కు ధన్యవాదాలర్పిస్తూ ఓ చిన్న ఉత్తరం రాశాడు.

అంతే. వారంరోజులు తిరక్కుండానే ఆ ఇనప్పెట్టెల కంపెనీవారు తను రాసిన ఉత్తరాన్ని ఫొటో ప్రింట్ తీసి బ్లాకుగా మలచి తమ ఎడ్వర్టయిజ్ మెంట్ లో నైస్ గా ఇరికించి ప్రచురించారు. దేశంలోని అన్ని దిశల్లోని పత్రికల్లోనూ అడ్వర్ టైజ్ చేశారు

దీనితో అనుకున్న పని పూర్తి అయింది. ఆ లెటరు హెడ్ లో తమ కంపెనీ ఎక్కడ వున్నదీ. ఏ మేమి




## హారతి

దేవాలయంలో అర్చకుడిగా పనిచేస్తున్న ఒక వ్యక్తి పోలీస్ ఉద్యోగానికి అప్లికేషన్ పెట్టాడు. ఇంటర్వ్యూకు పిలుపు వచ్చింది. వెళ్ళాడు.

"ఒకచోట పెద్దగా గుంపుచేరి అల్లరి చేస్తుంటే వాళ్ళను చెదరగొట్టడానికి నీవు ఏం చేస్తావు?" అని అడిగాడు ఇంటర్వ్యూ చేస్తున్న అధికారి.

"మంగళహారతి తట్ట(పళ్ళెం)ను గుంపువాళ్ళ మధ్యన ఉంచుతాను సార్!" అన్నాడు ఆ అర్చకుడు.

—కందళ



తయారుచేసేసి పూర్తి వివరాలు ఉన్నాయి. వారం రోజులు తిరక్కుండా తన కంపెనీకి కాల్లులాగా దేశంలోని అన్నిమూలల నుంచి ఎంక్వయిరీస్ వచ్చిపడ్డాయి.

మామగారు తన ప్రజ్ఞకు దిగ్భ్రాంతి చెందారు. ఎంతగానో అభినందించారు.

కానీ ఖర్చుకాకుండా లక్షలు కలిసొచ్చే పనులు చేయగలిగిన తనకు ఈ డ్రైవరు రాజు విషయం మనసును వేధించేస్తోంది. ఇది తను భరించలేడు.

లీగల్ ఎవేజన్ చేసి తను కంపెనీకి లక్షలు లక్షలు ఆర్జించి పెట్టాడు. ఇవి చెప్పుకోడానికి బాగుండవు కానిడైరెక్టర్లందరూ కథలు కథలుగా చెప్పుకుంటూ, తనను రకరకాలుగా ప్రశంసిస్తూ, తను చేసినపనులు తనకే చెప్తూ రకరకాలుగా ఉవ్విళ్ళూరిస్తున్నప్పుడు ఎలా వస్తాయయ్యా ఇలాంటి ఊహలు.... అన్నప్పుడు తనకు కలిగే ఆనందం చెప్పలేనిదికదా .... అందులో మామగారు మరీను.

తను పడుతూన్న ఈ బాధ చూడలేక మామగారు రెస్క్యూలోకి వచ్చారు. తన ఆవేదన అర్థమై, అవగతమై నీకెందుకయ్యా యింత బాధ. వాడిపని నేను చూసుకుంటాను. నాకు వదిలెయ్యి. వాడ్ని ఏడేడు చెరువులనీళ్ళు నేను తాగిస్తాను .... అన్నారు. కాని మామగారికి ఈ క్రెడిట్ దక్కనివ్వడం తనకు సుతరాం యిష్టం లేదు. తన జీవితానికి ఫైల్యూరు వుండకూడదు. షరీ హార్ట్‌కు తీసుకోవడంవల్లనే ఈ విషయమై సరియైన ఆలోచన కుదరడంలేదు అప్పుడే చప్పున స్ఫురించింది. ఆగండి మామగారూ ....అన్నాడు.

తను ఎయిర్‌లో హైదరాబాదునుంచి వైజాగ్ వచ్చాడు. లారీ లోడ్ చేయించుకుంటూన్న డ్రైవర్ రాజు కనిపించాడు.

గతం అంతా ఏమాత్రం గుర్తు లేనట్టుగా, "ఏమోయ్ రాజూ.... ఏమిటి అలా చిక్కిపోయావ్.... అదే నీ వరస సక్షేమీ బాగులేదు. టి.ఎ. కోసం రేయింబవళ్ళు ట్రిప్పులు పడేట్టు చూసుకుంటున్నావ్. ఆ- ఇదేమిటి.... ఇంత నీరసంగా కనిపిస్తున్నావు. ఉండు డాక్టరుకు చీటీ యిస్తాను. పట్టుకెళ్ళి ఒళ్ళు చూపించుకో. ఆరోగ్యం లేనిది మనం ఎంత సంపాదిస్తే ఎందుకయ్యా...." అని డాక్టరుకి స్లిప్ టైపు చేయించి రాజును పంపాడు.

రాజు సంబరపడ్డాడు. ఎప్పటినుంచో తనూ డాక్టరు దగ్గరకు వెళ్ళాలనే అనుకుంటున్నాడు. మీ దయండీ .... అంటూ చీటీ పుచ్చుకున్నాడు. రాజుకు అన్ని సదుపాయాలూ చేయమని సెక్రటరీని పిలిచి

జలుబు వల్ల ఓ మంచి రోజును పాడవనివ్వకండి



జలుబును పోగొట్టుకోవచ్చు
ముక్కు కారడం, ముక్కు దిబ్బడ, తలభారం, గొంతు నొప్పి, గుండెలో కఫం చేరడం లాంటివన్నీ మీ మంచి రోజుల్ని పాడు చేస్తాయి. అయితే, ఈ లక్షణాలుగల జలుబునుంచి ఉపశమనానికి ఓ మార్గం ఉంది.
జలుబు మందుతో వాటిని ఎదుర్కోండి
ఏ ఇతర జబ్బుకో చికిత్స చేసినట్టు జలుబుకి చికిత్సచేస్తే చాలదు. జలుబు లక్షణాలకు లోనైన అన్ని చోట్లా ఒకే మారుగా పనిచేసే ప్రత్యేకమైన మందే వాడండి.
కోల్డరిన్ కేవలం జలుబు కోసమే
మిమ్మల్ని ఇబ్బంది పెట్టే అన్ని జలుబు లక్షణాలనుంచి ఉపశమనం కలిగిస్తుంది కోల్డరిన్. దీనిలోని ప్రత్యేకమైన ఔషధ పదార్థాలు జలుబు లక్షణాలుగల అన్నిచోట్లా కలిసికట్టుగా పనిచేస్తాయి. పైగా మీ శరీరంలో నిరోధక శక్తిని పెంచే విటమిన్ సి దీనిలో ఉంది. మీకు జలుబు చేస్తే, దానికి ప్రత్యేకమైన జలుబు మందే వేసుకోవడం ఉత్తమం.



కోల్డరిన్
జలుబు కోసం ప్రత్యేకంగా తయారుచేయబడింది
CASBC-64-232 TL

రాజుముందే ప్రెస్ చేస్తూ చెప్పాడు. రాజు ఉబ్బి తబ్బిబ్బయ్యాడు.

ఏ. సి. రూమ్‌లోకి పోయి స్థిమితంగా కూర్చొని డాక్టర్‌తో తను ఏమి మాట్లాడాడో ఎవరికి తెలుసు?

మరునాడు రాజుకు టి. బి. అన్న రిపోర్టు ఆఫీసుకు చేరింది. హైట్లీ ఎటాక్స్. చాలు దాని ఆధారంగా బాట్లింగ్ కంపెనీలలో క్షయ వ్యాధిగ్రస్తులు పని చేయకూడదన్న మిషతో. కంటేజియస్ డిసీజ్ ఉన్న వర్కర్స్ పని చేయనీయకూడదన్న ఫ్యాక్టరీ రూల్సు ప్రకారం రాజుకు ఉద్వాసనం చెప్పక తప్పలేదు.

తీసేస్తూ రాజును చూసి సత్యమూర్తి కన్నీరు పెట్టాడు. "నీ కెప్పుడు ఏది కావలిసినా నన్నడుగు. ఎన్నాళ్ళోయ్....మళ్ళీ నెల్లాళ్ళల్లో నీ పనిలో నువ్వుంటావ్."

సత్యమూర్తిని మామగారు మరోసారి అభినందించారు. లేబరు గొడవలేమీ రాకుండా యింత చక్కగా వ్యవహారం చక్కదిద్దినందుకు మరీ మరీ కొనియాడారు.

కాని ఈ ఆనందం పట్టుమని పది రోజులు నిలవలేదు. రాజు మరో కంపెనీలో ఎక్కువ జీతానికి ఉద్యోగానికి కుదిరాడు.

సత్యమూర్తి మొగం పాలిపోయింది. ఆకాశం యింత విశాలంగా ఎందుకుంది అనుకున్నాడు. దాన్ని చించి ముక్కలు ముక్కలుచేసి పీసెస్‌కింద, చిన్ని చిన్ని నలుసులుకింద చేసెయ్యాలనుకున్నాడు. **కాని అది మరో ఆకాశం!**

●

# బాతాఖానీ

## క్రికెట్

"సందీప్‌పాటిల్ వరుసగా ఐదు ఫోర్లు కొట్టి సెంచరీ చేశాడు నాన్నా! ఒక్కసారి 80 నుంచి సెంచరీకి....ఎంత గ్రేట్ నాన్నా" అంటూ గావుకేకలు పెట్టాడు మా పన్నెండేళ్ళ సురేశ్ అర్ధరాత్రి 11 గంటలకు రేడియోలో క్రికెట్ కామెంటరీ వింటూ.

మంచి నిద్రలో వున్న నాకు వాడేం చెబుతున్నాడో అర్థంకాలేదు. మామూలుగా అయితే 9 గంటలకే నిద్రపోయే మావాడు ఇంగ్లండులోజరుగుతున్నభారత ఇంగ్లండ్ దేశాలమధ్య జరుగుతున్న క్రికెట్ పోటీలను గూర్చి కామెంటరీ వినటంకోసం ప్రతిరోజు 11 గంటలదాకా మేల్కొని వుంటున్నాడు. ఎనిమిదో తరగతి చదువుతున్నవాడు బి.బి. సి.లో ట్రెవర్ బెయిలీ. బ్రెయిన్ జాన్‌స్టన్ మొదలైన మహామహ క్రికెట్ వ్యాఖ్యాతలు చెప్పే కామెంటరీని అతి శ్రద్ధగా వింటూ అందులో చాలా భాగం అర్థం చేసుకుంటున్నాడని సంతోషించనా? చదువుసంధెలు వదిలేసి యిరవై నాల్గుగంటలు క్రికెట్ వినటం. క్రికెట్ మాట్లాడటం. క్రికెట్ ఆలోచించటంతో గడిపేస్తున్నాడని విచారించనా? క్రికెట్ అనేది మావాడికొక భయంకరమైన వ్యసనం. మావాడిలాంటివాళ్ళు ఈ దేశంలో కొన్నికోట్లమందైనా వుంటారు.

ఆటలపట్ల నిజమైన అభిరుచి వుండడం మంచిదే- ఆటలగురించి వినటం, మాట్లాడటం కంటే ఆడటం నిజంగా ఆరోగ్యకరమైన అలవాటు. మనిషిలో సహజంగా ఉండే "అగ్రెసివ్ ఇన్‌స్టింగ్ట్"ను ఆటల ద్వారా సన్మార్గంలో పెట్టివచ్చునని ఈ "అగ్రెసివ్ ఇన్‌స్టింగ్ట్"ను ఏదోలా తీర్చకపోతే మానవుడు ఆ ప్రవృత్తిని పెళ్ళాం పిల్లల్ని హింసించటంద్వారానో, తన క్రింద పనిచేసే సబార్డినేట్స్‌ను యేడ్పించటం ద్వారానో తీర్చుకుంటాడని మానసిక శాస్త్రవేత్తలు చెబుతున్నారు. మానవుడిలోని ఈ ప్రవృత్తే చివరకు భయంకరమైన యుద్ధాలకూడా దారితీస్తుంది.

కాని క్రికెట్ అనేది ఫుట్‌బాల్, హాకీ, టెన్నిస్ లాంటి అన్ని ఆటల్లాంటిదికాదు. యే ఆటైనా చాలా వేగంగా, ఉత్తేజకరంగా జరుగుతుంది. ఓ రెండు గంటలలో ఎవరు ఓడారో, ఎవరు గెల్చారో తేలిపోతుంది.

కాని క్రికెట్ అలాకాదు. ఈ ఆటను చాలా తీరిగ్గా రోజుకు ఆరు గంటల చొప్పున ఐదు రోజులు-మధ్యలో ఒక విశ్రాంతి రోజు కూడా ఆడ్తారు. ఇన్ని రోజులాడినా చివరకది ఎవరు ఓడారో, ఎవరుగెల్చారో తేలకుండానే డ్రాగా ముగుస్తుంది. ఈ ఐదు రోజులు మన దేశపు పట్టణ ప్రాంతాలలో నివసించే చాలామంది యువకులకు మరో పనంటూ వుండదు. చెవులకు రేడియోలను కట్టుకొని కామెంటరీ వినటమే పని. మన దేశం ఓడిపోవటం ఖాయమని తెలిసినా ఏదో మహాద్భుతం జరిగి మనదేశం గెలుస్తుందనే ఓ పిచ్చి ఆశ మన జనాన్ని వదలదు. కొన్నిసార్లు ఆటలో యేమీ లేదని, అది డ్రా అవుతుందని తెలుసు. అయినా మన జనం టిక్కెట్లకోసం తొక్కిసలాటను సృష్టించకుండా వుండరు. లాస్ట్‌కాచ్‌ను సేవ్‌చేసేంతవరకు మనవాళ్ళు కామెంటరి వినకుండా వుండరు. ఈ దేశంలో క్రికెట్ కామెంటరీ పేరుమీద ఎన్ని లక్షల మ్యాన్‌డేస్ నాశనమైపోతున్నాయో యెవరన్నా అంచనా వెయ్యాలి.

ఐదురోజుల క్రికెట్ మ్యాచ్‌లపట్ల వెస్టిండీస్, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ మొదలైన క్రికెట్ ఆడే పెద్దదేశాల్లో ప్రజల ఇంటరెస్ట్ బాగా తగ్గిపోతున్నది ఐదు రోజుల టెస్ట్‌మ్యాచ్ అంటే మనదేశంలో ప్రజలు వేలం వెర్రిగా తయారౌతారు. 50 వేలమంది పట్టే స్టేడియంలో లక్షమందిని కుక్కుతారు. అదే ఇంగ్లండ్‌లో మొన్నటి భారత–ఇంగ్లండ్ టెస్ట్‌మ్యాచ్‌లను చూడటానికి కొన్నిరోజులు 5 వేల మందికూడా రాలేదు. అందుకే ఇంగ్లాండ్‌లో క్రికెట్‌ను బ్రతికించటానికి ఒక రోజుతో ముగిసే వన్‌డే లిమిటెడ్ ఓవర్స్ మ్యాచెస్‌ను పెద్ద ఎత్తున ప్రవేశపెట్టారు. రెండు టీములకూ చెరి 50 ఓవర్లు ఇస్తారు. ఎవరు ఎక్కువ పరుగులుచేస్తే వాళ్ళు గెలిచినట్టు. డ్రాగా ముగిసే సమస్యేలేదు. ఆట చాలా ఉత్తేజకరంగా ఉంటుంది. భారతదేశంలో కూడా క్రికెట్‌ను ఉత్తేజకరంగా మార్చాలంటే వెంటనే లిమిటెడ్ ఓవర్ మ్యాచెస్‌ను ప్రవేశపెట్టాలి.

—నవీన్

